batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

20 సెప్టెంబర్ 2026
ఆదివారం

## నేడు సీఎం ఇలాఖాలో
## కవిత పాంచజన్య శంఖారావం

### ఘనంగా ఏర్పాట్లు చేసిన పార్టీ నాయకులు
### కొడంగల్ నుంచి కోస్గి వరకు భారీ ర్యాలీ

సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తోన్న కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాంచజన్య శంఖారావం పూరించనున్నారు. – కొడంగల్, బతుకమ్మ

2 లో







# మూడు మండలాలు దాటుతున్నా మొరం..!

- మొరం తవ్వకాలకు అనుమతి ఎలా ఇస్తున్నారు?
- మండలాల సరిహద్దులు దాటుతుంటే వే బిల్లులు ఎందుకు అడుగరు
- ప్రభుత్వ శాఖల అధికారుల తీరుపై విమర్శల వెల్లువ

ఇటీవల కాలంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు, ప్రభుత్వ పనులు, రైల్వే వర్క్ ల కోసం మొరం తవ్వకాల కోసం తహసీల్దార్ల ద్వారా అనుమతులు ఇస్తున్న విషయం తెల్సిందే. భూగర్భ గనుల శాఖ నిర్దేశించిన ప్రాంతంలో తవ్వకాలు చేసుకోవచ్చని తహసీల్దార్ అనుమతి ఇవ్వడం పరిపాటి. ఆయా ప్రాంతాల మీదుగా రవాణా కోసం వే బిల్లులు ఇవ్వడమనేది సర్వసాధారణం. కానీ ఇవేమి లేకుండానే నిజామాబాద్ నగరానికి మూడు మండలాల సరిహద్దులను దాటి మొరం రవాణా జరుగుతుంది. అక్కడ పట్టించుకోవాల్సిన రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నాయి. మాక్లూర్, నందిపేట్ మండలాలకు సంబంధించిన సరిహద్దుల్లో ధర్మోరా శివారు ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా మొరం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. నిబంధనల ప్రకారం మైనింగ్ శాఖ అనుమతులు ఉండాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు ఏకంగా నందిపేట్,మాక్లూర్,నవీపేట్ మూడు మండలాల సరిహద్దులు దాటించి నిజామాబాద్ రూరల్ ప్రాంతాలకు మొరాన్ని తరలిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లలో ఈ అక్రమ రవాణా సాగుతున్నా స్థానిక యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కళ్లు గప్పి, లేక మామూళ్ల మత్తులో?:అక్రమంగా తరలిస్తున్న వాహనాలు మూడు మండలాల పరిధిలోని ప్రధాన రహదారులపైనే ప్రయాణిస్తున్నాయి. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల తనిఖీ కేంద్రాలు లేదా నిఘా ఉండే ప్రాంతాల మీదుగానే ఈ వాహనాలు వెళ్తున్నా ఎవరూ ఆపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

– నిజామాబాద్, బతుకమ్మ

2 లో

## మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు..

### కత్తులు, కారు స్వాధీనం

### విలేకరుల సమావేశంలో పోలీసు కమిషనర్ సాయిచైతన్య

నగరంలో సంచలనం సృష్టించిన హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గత రెండు రోజుల క్రితం నగరంలోని ఆర్.ఆర్. చౌరస్తా సమీపంలోని గిరిరాజ్ కాంప్లెక్స్ ఎదుట ఉన్న పానీపూరి బండి వద్ద హరిబాబును హత్య చేసిన నిందితుడు సంతోష్ ను అరెస్టు చేసినట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు.

– నిజామాబాద్ క్రైం, బతుకమ్మ






శనివారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ యూట్యూబర్ వైష్ణవి హత్య జరిగిన విషయాన్ని మనసులో పెట్టుకుని తన సోదరుడు సంతోష్ ప్రతీకార భావంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం తన తల్లి గంధం రాణి, పెద్దమ్మ కుమారులు చరణ్, రంజిత్, ఇతర కుటుంబ సభ్యుల సహకారంతో ఈ నెల 17న సాయంత్రం సుమారు 5 గంటలకు కోరుట్ల నుండి తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కారు నంబర్ టీఎస్-36ఏ-4843లో నిజామాబాద్ కు వచ్చినట్లు దర్యాప్తులో తేలిందన్నారు.

2 లో

### విద్యార్థుల యూనిఫాంలు

## ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలి

### అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని చెప్పారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

– హైదరాబాద్, బతుకమ్మ



2 లో

## విద్యా...వైద్యం...సేద్యం ఇది ప్రజల ఆకాంక్ష



- భూ కబ్జాలపై ఉన్న శ్రద్ధ విద్యపై లేదు
- విద్యా కమిషన్ మాజీ ఛైర్మన్ ఆకునూరి మురళి

నాణ్యమైన విద్య అందిం చేంతవరకు ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని అందరూ కలిసి ప్రభుత్వాన్ని నిలదీయాలని అప్పుడు మాత్ర మే వారు వైఖరి మార్చుకొని, నాణ్యమైన విద్య అందిం చేందుకు

– నిజామాబాద్, బతుకమ్మ

మిగితా..2 లో

# కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడేంట్ కేటిఆర్





వనపర్తి, బతుకమ్మ:వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం సబ్‌స్టేషన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనిఖీ చేసారు. శనివారం వనపర్తి జిల్లాలో పర్యటించిన కేటిఆర్ కు రైతులు కరేంట్ కోతల గురించి పిర్యాదు చేయడంతో గుమ్మడం సబ్‌స్టేషన్‌ను తనిఖి చేసి లాగ్‌బుక్‌ను పరిశీలించారు. విద్యుత్ సరఫరాపై స్ధానికంగా విధులలో ఉన్న విధ్యుత్ అధికారులను కేటీఆర్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. లాగ్‌బుక్‌లోని వివరాలతో “6 గంటల కరెంటు కూడా సక్కగా ఇస్తలేరు” అని తేలిపోయింది అన్నారు కేటిఆర్. అడ్డగోలు కరెంట్ కోతలపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారీగా తరలివచ్చిన రైతులు. కాంగ్రెస్ అంటేనే కరేంట్ కోతలు అన్నారు. బిఆర్ఎస్ హయాంలో రైతులకు కరేంటు కోతలు లేవని గుర్తు చేశారు. 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటూ పచ్చి అబద్ధాలు చెప్తున్న కోతల రాయుడు రేవంత్ అని, కనీసం 6 గింటల కరెంట్ కూడా సక్కగా ఇస్తలేవు అని



రైతులు ఆగ్రహంతో ఉన్నారు అన్నారు. కేటిఆర్ తో పాటు మాజి మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేడు సీఎం ఇలాఖాలో కవిత పాంచజన్య శంఖారావం



కొడంగల్ నియోజవకర్గంలోని కోస్గి కాలేజీ గ్రౌండ్ లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే పాంచజన్య సంకల్ప సభకు పార్టీ నాయకులు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. 120 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పుతో భారీ సభా వేదిక ఏర్పాటు చేశారు. వంద మందికి పైగా ముఖ్య నాయకులు సభ వేదిక మీద కూర్చోనున్నారు. సభా ప్రాంగణంలో 10 వేల మంది ప్రజలు కూర్చొనేలా సీటింగ్ ఏర్పాటు చేశారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత మొదటి సారి కొడంగల్ కు వస్తున్న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికేలా పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కొడంగల్ నుంచి కోస్గి కాలేజీ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. కోస్గి పట్టణంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన తర్వాత కవిత నేరుగా కాలేజీ గ్రౌండ్ కు చేరుకుంటారు. హైదరాబాద్ శివారుల్లోని అప్పా జంక్షన్ వద్దకు కల్వకుంట్ల కవితకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకులు ఘన స్వాగతం పలుకుతారు.

### కొడంగల్ గడ్డపై శంఖారావం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కవిత కోస్గి సభ వేదిక పై నుంచి పాంచజన్య శంఖారావం పూరించనున్నారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత జోగులాంబ తల్లి ఆశీస్సులతో పాలమూరు గడ్డపైనే మొదట అడుగు పెట్టిన కవిత ఇప్పుడు రెండోసారి అత్యంత కీలకమైన సంకల్పం తీసుకోవడానికి పాలమూరు గడ్డనే ఎంచుకున్నారు. మే 8న షాద్ నగర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ నిర్వహించి అప్పటి వరకు మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తట్టి లేపిన కల్వకుంట్ల కవిత ఆదివారం కోస్గి సభ వేదిక పై నుంచి సబ్బండ వర్గాలు సకల జనుల అభివృద్ధి, సాధికారతతో కూడిన బహుజన తెలంగాణ సాధన కోసం తాను తీసుకోబోయే నిర్ణయాలను ప్రకటించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఎలా వంచనకు గురవుతున్నారు.. కృష్ణా జలాల దోపిడీని ఏపీ ప్రభుత్వం ఎంత యథేచ్ఛగా సాగిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు.

### స్వరాష్ట్రాన్ని పరిరక్షించే స్వీయ రాజకీయ శక్తి

దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్నీ పరిరక్షించుకునేందుకు స్వీయ రాజకీయ శక్తి ఎందుకు అవసరమో కవిత వివరించనున్నారు. రెండు జాతీయ పార్టీలు ఢిల్లీకి గులాం గిరి చేస్తూ తెలంగాణ ప్రయోజనాలను ఎలా ఫణంగా పెడుతున్నాయో వివరించనున్నారు.
తెలంగాణ సాధన కోసం ఏర్పడిన పార్టీ రాజకీయ పార్టీ సైతం రెండు జాతీయ పార్టీల దారిలోకి వెళ్లడంతో ఫక్తు తెలంగాణ ప్రయోజనాల కోసం గొంతు విప్పే పార్టీ లేకపోవడంతో కవిత తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకగా తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు చేశారు. తెలంగాణ మదర్ బోర్డుగా పని చేసే తమ పార్టీని ఆదరించాలని కోస్గి వేదికె మీది నుంచి ప్రజలను అభ్యర్థించనున్నారు. తమకు అవకాశం ఇస్తే బహుజన తెలంగాణాగా మన రాష్ట్రాన్ని ఎలా సుసంపన్నం చేస్తారో వివరించనున్నారు.

# విద్యా...వైద్యం...సేద్యం ఇది ప్రజల ఆకాంక్ష

ముందుకు వస్తారని తెలంగాణ విద్యా ముందుకు వస్తారని తెలంగాణ విద్యా కమిషన్ మాజీ చైర్మన్ , మాజీ సినియర్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా బస్ యాత్రలో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో లో మేధావులు,, విద్యావేత్తలు,విద్యార్థిసంఘాలు,ప్రజాసంఘాల నాయ కులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ... రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో స్కూళ్లకు ఇవ్వడానికి రూ.6 వేల కోట్లు లేవా అని ప్రశ్నించారు.మూడు లక్షల రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం రూ.6 వేల కోట్లు ఇస్తే 2 వేల స్కూళ్లు బాగుపడుతాయని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయాంలో లెక్కకు మించి భూ కబ్జాలు జరిగాయని,? విద్యను విస్మరిస్తూ ఎన్నికల కొరకు కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించి లబ్ధి పొందారని, డబల్ బెడ్ రూములు,ప్రాజెక్టులు ఈ కోవకే చెందుతాయని,ఆయన పెర్కొన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీలు ఎందుకు నింపడం లేదని నిలదీశారు. ప్రైమరీ స్కూల్స్ లో ఒకే టీచర్ అనేక తరగతులకు బోధిస్తుండడం తో నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. దీంతో ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపి స్తున్నారన్నారు. రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి చంపాలాల్ మాట్లాడుతూ... దేశంలో 11.5 లక్షల స్కూళ్లు ఉంటే.. పీఎం శ్రీ స్కీం కింద 6,500 స్కూళ్లను మాత్రమే అభివృద్ధి చేస్తున్నారని ఈ లెక్కన మొత్తం స్కూళ్లు అభివృద్ధి చేయాలంటే 350 ఏండ్లు పడుతుందన్నారు. అధికారంలో ఉన్నవారు సొంత ప్రయోజనాలు,భూకబ్జాలు వీటిపైనే కేంద్రీకరిస్తున్నారని విద్య వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.
నిజామాబాద్ సిటీ డెవలప్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. రామ్ మోహన్ రావు,పెన్షనర్స్ యూనియన్ నాయకులు ఎల్ శ్రీధర్ ల అధ్యక్షత జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీపీఎఫ్ సభ్యులు ప్రొఫెసర్ పద్మజాషా,డాక్టర్ పాలకుర్తి జగదీశ్వర్,ఎన్. రుబీనా,సృజన యాదవ్,డాక్టర్ సూరి,వాసు,ప్రసాద్ రావు,హుస్సేన్,వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు

ఆర్.ఆర్. చౌరస్తా సమీపంలోని గిరిరాజ్ కాంప్లెక్స్ ఎదుట ఉన్న పానీపూరి బండి వద్ద మృతుడు హరిబాబును వైష్ణవి సోదరుడు గంధం సంతోష్ కారులో నుండి దిగి, కత్తితో మృతుడి తల, ముఖం, మెడపై పలుమార్లు దాడి చేసి, అనంతరం అదే కారులో అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. హరిబాబు తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు నగరంలోని 2వ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. సీపీ ఆధ్వర్యం లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి ని ఐడెంటిఫై చేసి టెక్నికల్ ఎవిడెన్స్ , సీ సీ ఫుటేజ్ సహాయం తో దర్యాప్తు ముమ్మరం చేశారు. శనివారం నమ్మకమైన సమాచారం మేరకు నిజామాబాద్ ఔటర్ బైపాస్ ప్రాంతంలో గంధం సంతోష్ ఉన్నట్లు గుర్తించామని సీపీ తెలిపారు. సంతోష్ అత్తగారి ఊరు విశాఖపట్నం వెళ్ళటానికి నిజామాబాద్ రైల్వే స్టేషన్ కు వెళ్ళే ప్రయత్నాల్లో ఉండగా పట్టుబడినట్లు సీపీ వెల్లడించారు. విచారణలో లభించిన సమాచారం ఆధారంగా హత్యకు ఉపయోగించిన కత్తి, తెలుపు రంగు స్విఫ్ట్ డిజైర్ కారు , అలాగే కారులో ఉన్న మరో రెండు కత్తులు, రెండు కర్రలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ యేడాది మార్చి 17న హరిబాబు భార్య గంధం వైష్ణవి హత్యకు గురైన కేసులో కోరుట్ల పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో హరిబాబు, అతని తల్లి చిత్తారి లక్ష్మి, అతని ఇద్దరు సోదరులు అరెస్టు అయి కరీంనగర్ జైలుకు వెళ్లి అనంతరం బెయిల్ పై విడుదలయ్యారన్నారు. విడుదలైన తర్వాత వైష్ణవి కుటుంబ సభ్యుల నుండి ప్రాణభయం ఉందని భావించి హరిబాబు, అతని తల్లి లక్ష్మి నిజామాబాద్ కు వచ్చి సాయినగర్ లో నివసిస్తూ, ఆర్.ఆర్. చౌరస్తా సమీపంలో మొక్కజొన్న కంకులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందని సీపీ తెలిపారు. నిందితుడు సంతోష్ ను కోర్టులో హాజరుపరచి రిమాండ్ కు తరలించడం జరుగుతోందన్నారు. ఈ కేసులో ప్రాథమికంగా నలుగురు వ్యక్తుల ప్రమేయం నిర్ధారణ కావడంతో, మిగిలిన వారి పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని, దర్యాప్తులో ఎవరి ప్రమేయం తెలినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయడం జరుగుతుందన్నారు.
పరారీలో ఉన్న మిగతా వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. హత్య జరిగిన ఒకటిన్నర రోజులోనే నేరస్తుడిని అరెస్ట్ చేయడంతో ఏసీపీ ప్రకాష్, సిఐ శ్రీనివాస్ రాజ్, ఎస్సై యాదగిరి గౌడ్, సిబ్బందిని సీపీ అభినందించారు.

## విద్యార్థుల యూనిఫాంలు ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలి

ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సమావేశంలో అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్‌షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని అన్నారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి , ఎంపీ వేం నరేందర్ రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూడు మండలాలు దాటుతున్నా ‘మొరం’

అధికారులు కళ్లు గప్పి తరలిస్తున్నారా, లేక లోపాయికారీ ఒప్పందాలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పరిమితికి మించి (ఓవర్ లోడ్) లోడింగ్ చేయడంతో గ్రామీణ రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. అంతేకాకుండా, విపరీతమైన దుమ్ము వల్ల రోడ్డు పక్కన ఉన్న గ్రామాల ప్రజలు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న అక్రమార్కులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# పింఛన్ల పేరుతో మోసం చేస్తే కఠిన చర్యలు

### కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి, బతుకమ్మ : “రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్న ‘చేయూత’ పింఛన్ల పథకాన్ని అడ్డుపెట్టుకుని, కొంతమంది దళారులు, మధ్యవర్తులు పేద ప్రజల నుండి డబ్బు వసూలు చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. ఎవరైనా పింఛన్ ఇప్పిస్తామని మీ నుండి డబ్బులు ఆశిస్తే, తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని, దళారుల బారినపడి మోసపోవద్దన్నారు. “పింఛన్ల పంపిణీకి ఎలాంటి దళారులు అవసరం లేదని, కేవలం అర్హులైన వారికే పింఛన్ నేరుగా వారి ఖాతాలోకి అందుతుందని, మీ ఇంటికి అధికారులు వచ్చి ఆన్ లైన్ ఫోటో వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా డబ్బులు ఆశిస్తే వారు ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నట్లేనని,”””పేద ప్రజల పొట్టగొట్టి, ప్రభుత్వ పథకాలతో వ్యాపారం చేసే ఏ దళారీని, మధ్యవర్తిని కూడా క్షమించమన్నారు. నేరుగా మున్సిపల్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన వెంటనే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఓయో రూమ్ కేంద్రంగా ఇల్లీగల్ దందా

## సాఫ్ట్ వేర్ ఉద్యోగులే లక్ష్యం

హైదరాబాద్, బతుకమ్మ : హైదరాబాద్ నగరంలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) అక్రమ రవాణా మరోసారి కలకలం రేపింది. యువతను లక్ష్యంగా చేసుకుని, ఓయో రూమ్‌లను అడ్డగా మార్చుకుని గంజాయి విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టును స్పెషల్ ఆపరేషన్ టీమ్ (సాు) పోలీసులు రట్టు చేశారు. కొండాపూర్‌లోని ఓయో హైలెట్స్ హోటల్‌పై నిర్వహించిన ఆకస్మిక దాడిలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నా యి. అస్సాం రాష్ట్రానికి చెందిన ధీరజ్ దాస్, రబాలి అలీలుగా పోలీసులు గుర్తించారు. రూ.9 లక్షల విలువైన 17.1 కిలోల గంజాయిని పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచా రంతో ఎస్ఓటీ పోలీసులు కొండాపూర్‌లోని ఓయో హైలెట్స్ హోటల్‌పై మెరుపు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రధా నంగా నగరంలోని ఐటీ ఉద్యోగులు, యువతను టార్గెట్ చేస్తూ ఈ దందా నడుపుతున్నట్లు విచారణలో తేలింది.



### విచారణలో వెలుగుచూసిన నిజాలు

అస్సాం నుంచి గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని హైదరాబాద్‌కు రవాణా చేస్తున్న ఈ నిందితులు.. పోలీసుల కంట పడకుండా ఉండేందుకు రద్దీగా ఉండే ప్రాంతాల్లోని ఓయో రూమ్‌లు, లాడ్జీలను ఆశ్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే దురాశతో అమాయక యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న ఈ ముఠా కార్యకలాపాలపై పోలీసులు నిఘా మరింత కఠినతరం చేశారు. మత్తు క్షణాల ఆనందాన్ని ఇస్తుందేమో కానీ, దానివల్ల జరిగే నష్టం జీవితాంతం వెంటాడుతుంది. యువత ఒక్క క్షణం ఆలోచించి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### అంబేద్కర్ పై అనుచిత వాఖ్యలు చేస్తే భౌతిక దాడులు తప్పవు

హమార ప్రసాద్ జైల్లో పెట్టినందుకు

ప్రభుత్వానికి ధన్యవాదాలు

కామారెడ్డిలో అంబేద్కర్ విగ్రహనికి పాలభిషేకం



కామారెడ్డి, బతుకమ్మ:మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్,అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. బాగయ్య జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వైఖ్యాలు చేసిన అమర ప్రసాద్ ను పోలీసులు పట్టుకొని జైల్లో పెట్టినందుకు మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ యువజన సంఘం పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టుకు ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తున్నామన్నారు. హమరా ప్రసాద్ పైన దేశద్రోహం కేసు పెట్టి జైలు నుండి బయటకు రాకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఇంకొకసారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే భౌతిక దాడులకు పాల్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్తాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సెక్రెటరీ బిట్ల రాజు,అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ పి.శివరాజు,స్వర్ణలత,రజిత పాల్గొన్నారు.

### రైతంగ సమస్యల పరిష్కారానికి

## డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం మోపాల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పిన నేటికీ దాని అమలుకు పూనుకోలేదు అని అన్నారు. వ్యవసాయ కూలీలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తామన్న 12000 రూపాయలు గత రెండునర సంవత్సరాలనుంచి బకాలు ఇవ్వాలని వారు కోరారు . కరువు పరిస్థితులు నెలకొంటున్న ఈ సమయంలో రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, నూనె,కారం తదితర 14 రకాల నిత్యవసర వస్తువులను అందజేయాలని వారన్నారు. మంచిప్ప 21 ప్యాకేజీ పనులకు తగిన నిధులను కేటాయించి పూర్తి చేయాలని మూతపడిన ఎన్ సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి బండమీద నరసయ్య,వేల్పూర్ భుజంధర్ కమ్మరి గంగాధర్ శ్రీను, నాగడి సుమన్,రాకేష్ తుంగపల్లి రాజ్ కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.




## తగ్గేల్లిలో తగ్గేది లేదంటున్న ఇసుక మాఫియా

మంజీరలో ఇసుక అక్రమ రవాణా

అధికారులకు ఫిర్యాదు చేసినా

పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆరోపణ

బోధన్, బతుకమ్మ : సాలూరా మండలం తగ్గేల్లి గ్రామ పరిధిలోని మంజీర నది నుంచి ప్రతిరోజూ ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రూరల్ ఎస్సై, ఎమ్మార్వోలకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇసుక అక్రమ రవాణాకు వినియోగి స్తున్న ట్రాక్టర్ల రాకపోకల కారణంగా పంట పొలాలకు వెళ్లే దారులు పూర్తిగా దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వ్యవసా య పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే తమపై దాడికి పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయని వారు పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ స్పందించి మంజీర నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మానాల మోహన్ రెడ్డి



రుద్రంగి, బతుకమ్మ : రుద్రంగి మండలం మాల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాలత్ అరవింద్ కి 53000, గుగులోతు గంగాధర్ కి 25000, భూక్య సతీష్ కి 18500, పుప్పాల గంగాధర్ కి 60000, మాలోత్ శంకర్ కి 60000 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కులు మంజూరు చేయించిన మానాల మోహన్ రెడ్డి కి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనుకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ఏఈడి లక్ష్మణ్, ఉప సర్పంచ్ దాసర అశోక్, తూమ్ జలపతి, జక్కు మోహన్, కొండ రాజేందర్,జక్కు వంశీ, జూల దిలీప్, కొమ్ముల రవీందర్, లక్కాకుల శ్రీనివాస్, జక్కు లింగారెడ్డి, జక్కుల లక్ష్మీ, నరసయ్య, పండుగ గంగాధర్, తిక్క భూమయ్య, ఇండ్ల లక్ష్మయ్య, క్యాతం పెద్ద గంగాధర్, లకావత్ బాలు, చెదలు నవీన్, ఉమ్మడి మానాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు

పాల్గొన్న కలెక్టర్, సీపీ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్)లో ప్రతిష్ఠించిన వినాయకుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు గణనాథుడిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ట్రేసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి ప్రసాద వితరణ గావించగా, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్ సహకారం అందించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ప్రశాంత్, భాస్కర్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన షేక్ మతీన్ ...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : బాన్సు వాడ నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ రుద్రూర్ మండలం రాయ కూర్ క్యాంపు గ్రామానికి చెందిన షేక్ మతీన్ హైదరాబాద్ లో తెలం గాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వ కంగా కలిశారు. అనంతరం మతీన్, ఆయన అనుచరులు పార్టీలో చేరా రు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత ఆయనకు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## డీజీపీని కలిసిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

హైదరాబాద్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ను నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో డీజీపీ సి.వి.ఆనంద్ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు.



# యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## పోలీసు కమిషనర్ సాయిచైతన్య

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : యువత మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగ చేసుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య పిలుపునిచ్చారు. శనివారం ఎన్ఎస్ ఏఐ సోల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎన్ హ్యాకథాన్ 2026- కోడ్ ఫర్ చేంజ్ కార్యక్రమంలో ఐటీ టవర్స్ లో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువత, టెక్నాలజీ నిపుణులతో ముచ్చటిస్తూ వారు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులు, సమస్యల పరిష్కార విధానాలను పరిశీలించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కీలకంగా మారుతోందని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వివిధ సామాజిక సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను




అభివృద్ధి చేసే అవకాశం ఉందని సీపీ పేర్కొన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సాంకేతిక నైపుణ్యాలను సరైన దిశలో వినియోగిస్తే సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కోడ్ ఫర్ చేంజ్ వంటి కార్యక్రమాలు యువతను సాంకేతిక రంగంలో మరింత ప్రోత్సహించడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు వేదికగా నిలుస్తాయని అన్నారు. పోలీసింగ్ వ్యవస్థలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజా భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, డేటా విశ్లేషణ, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించే దిశగా సాంకేతికతకు ప్రాధాన్యత పెరుగుతోందని పేర్కొన్నారు. యువత కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడమే కాకుండా, దానిని ప్రజా ప్రయోజనం, సమాజ శ్రేయస్సు, దేశ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని సీపీ సూచించారు. యువత రోడ్డు భద్రత నియమావళిని తప్పనిసరిగా పాటించాలని 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల వలన జిల్లా వ్యాప్తంగా 327 మంది మరణించారని అదే కోవిడ్ సమయంలో 200 మంది చనిపోయారని గుర్తు చేశారు. యువత అనుక్షణం సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా హ్యాకథాన్‌లో పాల్గొన్న యువత, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో నజీబ్, మేనేజర్ షేక్ సబ్బార్, కాకతీయ ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఎన్ఎస్ ఏఐ సోల్యూషన్ ప్రతినిధులు, నిర్వాహకులు, టెక్నాలజీ నిపుణులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## డీజేలను పక్కనపెట్టి డప్పులతో గణేష్ ఊరేగింపు



బిక్కనూర్, బతుకమ్మ : డీజేలకు దూరంగా.. సంప్రదాయ డప్పు వాయిద్యాలకు దగ్గరగా గణేష్ నిమజ్జన వేడుకలను నిర్వహిస్తూ కాచాపూర్ గౌడ యువ సేన యువకులు ప్రత్యేకంగా నిలిచారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో సంప్రదాయ డప్పు చప్పుళ్లకు విశేష ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు. ఇటీవల కాలంలో విపరీతమైన శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న ఆధునిక డీజే సౌండ్ సిస్టమ్స్ బదులుగా మన సంప్రదాయ డప్పు వాయిద్యాల వైపు భక్తులు మొగ్గు చూపుతున్నారనడానికి కాచాపూర్ గౌడ యువ సేన చేపట్టిన కార్యక్రమం చక్కటి నిదర్శనంగా నిలిచింది. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో గౌడ యువ సేన యువకులు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా డప్పు చప్పుళ్ల మధ్య వినాయకుడిని ఊరేగించారు. పలువురు యువకులు నృత్యాలు చేస్తూ గణనాథుడి ఊరేగింపును సందడిగా నిర్వహించారు. డీజేలకు బదులుగా డప్పు వాయిద్యాలను ఉపయోగిస్తూ తమ సంప్రదాయాలను కాపాడు కోవాలనే సందేశాన్ని చాటారు. గ్రామీణ, పట్టణ సంస్కృతిలో డప్పు వాయిద్యం ఒక ప్రత్యేక ప్రతీకగా నిలుస్తోంది. గణనాథుడి వీడ్కోలు వేడు కల్లో డప్పుల చప్పుళ్లు భక్తుల్లో భక్తితో కూడిన ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో గౌడ యువ సేన యువకులతో పాటు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బపూర్‌లో తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ బడి నిద్ర

నవీపేట్, బతుకమ్మ : ప్రభుత్వ విద్యాలయాల బలోపేతం, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ చేపట్టాలన్న డిమాండ్లతో తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ బస్సు యాత్ర నిజమబాద్ జిల్లాకు చేరుకుంది. రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి నేతృతంలో బస్సుయాత్ర శుక్రవారం రాత్రి నవిపేట మండలం అబ్బాపూర్ గ్రామంలో బస్తీబాట నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ స్కూళ్లలోని సమస్యలను ఆకునూరి మురళి బృందం పేరెంట్స్, స్టూడెంట్స్ ను అడిగి తెలుసుకున్న తెలుసుకున్నారు. ఇదే గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో బడి నిద్ర చేసింది.



## జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

డిచ్ పల్లి, బతుకమ్మ : డిచ్ పల్లి మండలం అమృత పూర్ గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం నాలవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్?న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయినాథ్ ల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి సర్కార్ రైతులకు యూరియా అందించకుండా యాప్ తీసుకవచ్చి రైతులను గందరగోళానికి గురి చేశారన్నారు. రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు లేక చాలా ఇబ్బంది పాడుతున్నారని, ఈ పద్ధతి మానుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ స్థానం లో కొత్తగా జీ రామ్ జీ చట్టాన్ని తీసుకవచ్చి ఉపాధి పొందే రైతు కూలీల నోట్లో మట్టి కొట్టాలని కేంద్రం చూస్తుందన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జేపీ గంగాధర్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయినాథ్, సాయమ్మ, రాజన్న, లింగం, లలిత, లక్ష్మి, మురళీ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 27న జాతీయ సమైక్యత సదస్సు.

### మత సామరస్యం, శాంతి, సోదరభావం కోసం ఘనంగా నిర్వహణ.



బాన్సువాడ బతుకమ్మ : జాతీయ సమైక్యత, మత సామరస్యం, శాంతి, పరస్పర గౌరవం, సోదరభావాన్ని పెంపొందించేందుకు బాన్సువాడ పట్టణంలో సెప్టెంబర్ 27న ఆదివారం సాయంత్రం 7 గంటలకు జాతీయ సమైక్యత సదస్సును నిర్వహించనున్నారు. మార్కెట్ యార్డ్ గంజ్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులు, ఉలమాలు, ముఫ్తీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు కలిసి సదస్సు పోస్టర్‌ను విడుదల చేశారు. దేశంలో జాతీయ ఐక్యత, శాంతి, పరస్పర గౌరవం, మత సామరస్యాన్ని బలోపేతం చేయడమే సదస్సు ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. సదస్సుకు వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, సామాజిక ప్రతినిధులను ఆహ్వానించారు. హిందూ పూజారులు, ముస్లిం ఉలమాలు, ముఫ్తీలు, సిక్కు గ్రంథీలు, క్రైస్తవ ఫాదర్లు పాల్గొని మత సామరస్యం, జాతీయ సమైక్యతపై సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని మతాల ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ ఐక్యత, శాంతి, సోదరభావాన్ని బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. బాన్సువాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సెప్టెంబర్ 27న సాయంత్రం 7 గంటలకు మార్కెట్ యార్డ్ గంజ్‌కు చేరుకుని జాతీయ సమైక్యత సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## భక్తులను ఆకట్టుకున్న కూరగాయల వినాయకుని అలంకరణ..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి 76 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా కొనసాగుతున్నాయి. మండపంలో కొలువుదీరిన గణనాథునికి శనివారం పలు రకాల కూరగాయలతో అలంకరించారు. ఈ అలంకరణను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. కూరగాయలతో గణనాథుని అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఆలయ పూజారి రాము శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణేష్ నిమజ్జన శోభయాత్ర...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామంలో ఏకదంతాయ గణేష్ మండలి ఆధ్వర్యంలో శనివారం గణేష్ నిమజ్జన శోభాయాత్రను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు. ఈ శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అనంతరం గణనాథుని గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ శోభయాత్రలో సర్పంచ్ మచ్కురి రమేష్, గణేష్ మండలి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి కాలేజీ యాజమాన్యం ఆర్థిక సహాయం



మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండలంలోని గుంజిలి గ్రామంలో ఇటీవల మరణించి ఎక్స్ సర్పంచ్ రాజలింగం నిజామాబాద్ లోని విక్టోరియా కాలేజీలో వారెన్ గా విధులు నిర్వహించాడు. ఆరోగ్య పరిస్థితి దృశ్యం మరణించడంతో వార్డెన్ గా విధులు నిర్వహించిన రాజలింగం కుటుంబానికి కాలేజీ యాజమాన్యం అండగా నిలిచి 25వేల ఆర్థిక సహాయం అందించారు. వారి మృతికి కాలేజీ యాజమాన్యం తీవ్ర సంతాపం ప్రకటించింది. వారి కుటుంబానికి కాలేజీ యాజమాన్యం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ మేనేజ్మెంట్ మధుసూదన్ జోషి, సంఘం సంతోష్ కార్తీక్ , చామంతుల శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొని మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు..

## 21న రుద్రూర్ గ్రామసభ...

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ అధ్యక్షతన ఈనెల 21వ తేదీ సోమవారం రోజున ఉదయం 10:30 గంటలకు తహసిల్దార్ ఆదేశానుసారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులను గుర్తించుటకు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గ్రామ పెద్దలు, గ్రామస్తులు సకాలంలో హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని కోరారు.

# మద్యపాన నిషేధ ఉద్యమానికి సిద్ధం కావాలి

## మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జేపీ లత





ఇందూర్, బతుకమ్మ : సమాజాన్ని పట్టిపీడిస్తున్న మద్యం మహామ్మారిని తరిమికొట్టేందుకు మహిళలు నడుంభిగిం చాల్సిన సమయం ఆసన్నమైందని మాదిగ మహిళా సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు జే.పీ.లత మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం సందీప్ గార్డెన్ లో జిల్లా మహిళా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జి యాదగిరి, నిజామాబాద్ ఇంచార్జి సరికెల పోశెట్టి, అర్బన్ అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జేపీ లత మాట్లాడుతూ మందకృష్ణ పోరాటం వల్ల వర్గీకరణ సాధించుకున్నామన్నారు. ప్రస్తుతం వచ్చిన వర్గీకరణ ఫలాలతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మాదిగలకు, ఉప కులాలకు న్యాయమైన వాటా దక్కుతుందన్నారు. వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజాన్ని ప్రధానంగా దళితులను పట్టిపీడిస్తున్న సమస్యల్లో ప్రధానమైన మద్యపానాన్ని సంపూర్ణ నిషేదం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు.

అక్టోబర్ 2న జిల్లాల్లో మద్యపానం నిషేదం కోరుతూ మహిళలు ధర్నాలు, రాస్తారోకోలు చేయాలని పిలుపునిచ్చా రు. ఉమ్మడి రాష్ట్రంలో వర్గీకరణ ఉద్యమంతో పాటు మద్యపాన నిషేదం కోసం ఉద్యమించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కి దక్కిందన్నారు. అదే స్పూర్తితో సంపూర్ణంగా మద్యం నిషేదించడం ద్వారా దళితుల్లో, అట్టడుగు వర్గాల్లో ఆర్థిక, సామాజిక మార్పులు సాధ్యమౌతుందన్నారు. దానికోసం ఏమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ మహిళా సమాఖ్యతో కలిసి దశల వారి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు నంబరి తబిత తబిత మాదిగ, మాదిగ మహిళా రాష్ట్ర అధ్యక్షులు పెద్ద గీత మాదిగ, మాదిగ మహిళల జాతీయ అధికార ప్రతినిధి మణెమ్మ, మహాజమహిళా జాతీయ అధికార ప్రతినిధి  కరుణ మాదిగ, మాదిగ మహిళల కోర్ కమిటీ సభ్యులు సత్తెక్క, పెద్దోళ్ల యమున మాదిగ, సాక్ష్యాధ్యక్షురాలు మాదిగ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటు పద్మ మాదిగ, మనపురం లావణ్య, కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలు మాదిగ మహిళా సమాఖ్య మహాజన సోషలిస్టు పార్టీ నిజామాబాద్ జిల్లా  ఇంచార్జి కానూరి సుధా తదితరులు పాల్గొన్నారు.





# వినాయక శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ శనివారం గణేష్ శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని, నందిపేట మండలం ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని, ఆర్మూర్ లోని గుండ్ల చెరువును కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా గుంతలు పడిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగానే భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయకుల బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు.  కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రైనీ కలెక్టర్ సురేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ అలీ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ, రవాణా, విద్యుత్, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# జీకే తండాలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని జికే తండాలో శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు జీకే తండ సర్పంచ్ శిరీష మహిపాల్ నాయక్ ఆధ్వర్యంలో సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందించారు, ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మైపాల్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం అర్ ఎఫ్ పేరుతో ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో నగదును అందజేస్తుందని ఆమె వివరించారు, ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత సుధీర్, మాజీ ఎంపిటిసి సభ్యురాలు జమున పరశురాం నాయక్, వార్డు సభ్యురాలు  భూక్య మోహన్, లలిత రవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో నిద్ర సమస్యలు ఎందుకు వస్తాయి.. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..?

పిల్లల్లో నిద్ర సమస్యలు కేవలం ఎక్కువగా తెరలను చూడడం లేదా సమయానికి నిద్రించడానికి ఇష్టపడకపోవడం వల్లే వస్తాయని భావించకూడదు. శరీరంలోని జీవ గడియారం, నిద్ర అవసరం, వెలుతురు ప్రభావం, భావోద్వేగ ఉద్రిక్తత, రోజువారీ అలవాట్లలో స్థిరత్వం వంటి అనేక అంశాలు పిల్లల నిద్రను ప్రభావితం చేస్తాయి. వీటిలో పదేపదే మార్పులు చోటుచేసుకుంటే పిల్లలకు నిద్ర పట్టడం, నిద్రలో కొనసాగడం లేదా ఉదయం ఉత్సాహంగా మేల్కొనడం కష్టమవుతుంది. ముఖ్యంగా రాత్రి వేళ ప్రకాశవంతమైన వెలుతురు శరీరంలో నిద్రకు సంకేతమిచ్చే మెలటోనిన్ హార్మోన్ విడుదలను తగ్గిస్తుంది. ఆటలు ఆడడం, చిన్న వీడియోలు చూడడం వంటి ఉత్తేజపరిచే కార్యక్రమాలు నిద్రకు ముందు మెదడును మరింత చురుకుగా ఉంచుతాయి. అందువల్ల నిద్రకు ముందు చివరి గంటలో ఇలాంటి పరికరాలకు దూరంగా ఉంచడం మంచిది.

**ఆలస్యంగా నిద్రిస్తే..**

వారాంతాల్లో ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా మేల్కొనడం కూడా పిల్లల నిద్ర చక్రాన్ని ప్రభావితం చేస్తుంది. వారంలో నిద్రించే సమయానికి, వారాంతపు నిద్ర సమయానికి మధ్య ఎక్కువ తేడా ఉంటే సోషల్ జెట్ లాగ్ వంటి పరిస్థితి ఏర్పడుతుంది. శనివారం, ఆదివారం ఎక్కువసేపు నిద్రించిన తర్వాత సోమవారం సాధారణ సమయానికి నిద్రపోవడం పిల్లలకు కష్టంగా మారుతుంది. అందుకే ప్రతిరోజూ దాదాపు ఒకే సమయానికి మేల్కొనేలా చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయం సహజమైన సూర్యకాంతిలో కొంతసేపు గడపడం శరీర జీవ గడియారాన్ని క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది.

**నిద్రించే సమయంలో ఇలా చేస్తే..**

నిద్రించే సమయంలో పిల్లలు నీళ్లు కావాలి, మరో కథ చెప్పాలి, తినడానికి ఏదైనా కావాలి అంటూ పదేపదే సమయం తీసుకోవడం సాధారణంగా కనిపిస్తుంది. అయితే ఇలా నిద్రను ఆలస్యం చేయడం అలవాటుగా మారితే సమస్య మరింత పెరుగుతుంది. స్నానం, దంతాలను తోముకోవడం, కథ చదవడం, దీపాలు ఆర్పడం వంటి పనులను ప్రతి రోజూ దాదాపు ఒకే క్రమంలో చేయడం ద్వారా నిద్ర సమయం వచ్చిందనే సంకేతం పిల్లల మెదడుకు అందుతుంది. కొంతమంది పిల్లలు తల్లిదండ్రులు పక్కన నిద్రించడం, టీవీ ఆన్‌లో ఉండడం లేదా ఊయల ఊపడం వంటి ప్రత్యేక పరిస్థితులు లేకుండా నిద్రపోలేరు. ఇలాంటి అలవాట్లను ఒక్కసారిగా మార్చడం కంటే క్రమంగా తగ్గించడం సులభంగా ఉంటుంది.

**పగటి అలవాట్లు ఎలా ఉన్నాయి..**

పిల్లల రాత్రి నిద్రపై పగటి అలవాట్లు కూడా ప్రభావం చూపుతాయి. రోజులో తగినంత శారీరక శ్రమ లేకపోవడం, సహజమైన వెలుతురులో ఎక్కువ సమయం గడపకపోవడం వల్ల సాయంత్రానికి నిద్ర అవసరం తగినంతగా పెరగదు. అందువల్ల పిల్లలకు వయసుకు తగిన శారీరక కార్యకలాపాలు, బయట సహజమైన వెలుతురులో గడిపే సమయం ఉండేలా చూడాలి. మధ్యాహ్నం నిద్రపోయే సమయంపైనా శ్రద్ధ అవసరం. కోలా, ఎనర్జీ డ్రింక్స్, కొన్ని చాక్లెట్లలో ఉండే కెఫీన్ కూడా సున్నితంగా స్పందించే పిల్లల్లో నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. అయితే పిల్లల్లో గురక, ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది, నోటి ద్వారా శ్వాస తీసుకోవడం, అశాంతిగా నిద్రపోవడం, ఉదయం తలనొప్పి లేదా పగటిపూట అధిక నిద్రమత్తు వంటి లక్షణాలు నిరంతరం కనిపిస్తే వాటిని సాధారణ నిద్ర అలవాట్ల సమస్యగా తీసుకోకూడదు. ఇలాంటి సందర్భాల్లో వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.